చౌటుప్పల్ మున్సిపాలిటీ 17వ వార్డులో నిర్మించిన సీసీ రోడు

అద్దంలా సీసీ రోడ్లు

- రూ.45కోట్లతో చౌటుప్పల్‌లో సీసీ రోడ్ల నిర్మాణం
- భాగ్యనగరాన్ని తలపించేలా వీధులు

7వ వార్డు సుందరయ్య కాలనీలో నిర్మించిన సీసీ రోడ్డు

చౌటుప్పల్, నవంబర్ 5 : చౌటుప్పల్ పట్టణం లోని వీధుల్లో సీసీ రోడ్లు అద్దంలా మెరిసిపోతున్నాయి. మంత్రి కేటీఆర్ దత్తతతో పట్టణ రూపురేఖలు మారాయి. కోట్లాది రూపాయల నిధులు కేటాయించడంతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టారు. ముఖ్యంగా ఏ కాలనీలో చూసినా భాగ్యనగరంలోని వీధుల్లా దర్శనమిస్తున్నాయి. గత 30 ఎండ్లుగా అభివృద్ధి నోచుకోని పనులు సైతం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో పరుగులు పెడుతున్నాయి. రూ.45కోట్లతో సీసీ రోడ్ల పనులు చేపట్టడం జరిగింది. ప్రస్తుతం రూ.12కోట్లతో సీసీ రోడ్లు, మరో రూ.6కోట్లతో డ్రైనేజీలు, ఇంకో రూ.2కోట్లతో చౌటుప్పల్ పెద్ద చెరువు పనులు చేపడుతున్నారు. కాగా పలు వార్డుల్లో సీసీరోడ్డు పనులు కూడా పూర్తయ్యాయి. సుమారు 14కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. దీనికి తోడు మరో రూ.25కోట్లు కూడా ప్రభుత్వం విడుదల చేసింది. మున్సిపాలిటీపరిధిలోని 20వ వార్డులో మిగిలిన రోడ్లను సైతం పూర్తి చేసేందుకు పనులు జరుగుతున్నాయి.

30 ఏండ్ల నుంచి సీసీ రోడ్లు లేవు

గత 30 ఏండ్ల నుంచి మా ఊరిలో సీసీ రోడ్లు లేవు. దీంతో తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లం. వానకాలం నడువరాక పోయేది. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మా ఊరికి వచ్చి రోడ్లులేని గల్లీలను తెలుసుకోని పోయిండు. తర్వాత చాలా చోట్ల రోడ్లు వచ్చినవి. ఇప్పుడు రోడ్లు చూస్తుంటే సంతోషం అనిపిస్తోంది.

– గుండెబోయిన కళమ్మ, లక్కారం, చౌటుప్పల్ మున్సిపాలిటీ

రోడ్లు విశాలంగా కనిపిస్తున్నాయి

చౌటుప్పల్‌లో సీసీ రోడ్లు చూస్తుంటే హైదరాబాద్ రోడ్లు చూసినట్లు అనిపిస్తోంది. విశాలంగా కనిపిస్తున్నాయి. నా చిన్న తనం నుంచి మా ఇంటి చూట్టు మట్టి రోడ్డే ఉండేది. ఇటీవల రోడ్డు వేశారు. ఇప్పుడు చాలా మంచిగా ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టణాభివృద్ధికి శ్రద్ధ చూపడం సంతోషంగా ఉంది.

– చింతల పూజిత, విద్యార్థినీ, 17వ వార్డు

దండుమల్కాపురంలో బీఆర్ఎస్‌లో చేరిన బిజేపి,కాంగ్రెస్ నాయకులు

బీఆర్ఎస్‌లో చేరికలు

చౌటుప్పల్‌రూరల్, నవంబర్ 5 : మండలం లోని దండుమల్కాపురంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గిర్కాటి నిరంజన్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సంగెం రవితేజ, సంగెం నరేశ్, దౌడి లింగస్వామి, గంగారాం సురేశ్, మహంకాళి లింగస్వామి, నరేశ్, సంగెం దీప్‌చంద్, సంగెం శివాజీ, దేవరబోయిన సాయి, జింక నవీన్, సంగెం లోకేశ్, సంగెం మధు, చమట్ల చంటి, సంగెం ఆనాథ్, ఆకాష్, చింటు, శ్రవణ్ ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎలువర్తి యాదగిరి, ఉప సర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, గ్రామశాఖ అధ్యక్షుడు మస్తాన్‌బాబు, రైతు బంధు సమితి చైర్మన్ బోయిని లింగస్వామి, సుంకరి సత్యనారాయణ, మహంకాళి పృథ్వీ, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

కొండూరులో ఓటర్లకు బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం ఖాయం

మర్రిగూడ, నవంబర్ 5 : రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం ఖాయమని సర్పంచ్ కుంభం నర్సమ్మామాధవ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు వల్లపు సైదులుయాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని కొండూరులో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్లను మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలకూర్ల జంగయ్యగౌడ్, మాజీ సర్పంచ్ వల్లపు పర్వతాలు, సీనియర్ నాయకులు మట్టిపల్లి నర్సింహ, ఊడుగు శ్రీను, బండి జహంగీర్, కె.మాధవరెడ్డి, వల్లపు కొండలు, శ్రీశైలం, ఈద కృష్ణ, రాములు, మల్లయ్య, నగేశ్, వెంకటయ్య, కృష్ణ, అంజయ్య, నాగరాజు పాల్గొన్నారు.

రాజాపేటలో ప్రచారం రథంపై ఫ్లెక్సీలో ఉన్న సీఎం కేసీఆర్‌కు మొక్కుతున్న వృద్ధురాలు

ఆసరా బంధువయ్యా.. నీకు వేలవేల దండాలయ్యా

ఓ మా దేవుడా.. ఆసరా బంధువు నీకు వేలవేల దండాలయ్యా. మా పేదింటి బిడ్డలకు దీనబాంధవుడవు.. నీవే మళ్లా గెలువాలయ్యా అంటూ ఓ వృద్ధురాలు సీఎం కేసీఆర్ ఫొటోకు మొక్కింది. రాజాపేట మండల కేంద్రంలో ఆదివారం ఎన్నికల ప్రచారానికి వచ్చిన బీఆర్ఎస్ ప్రచార రథంపై ఉన్న ముఖ్యమంత్రి ఫొటోను చూసిన ఆమె.. మా పెద్ద కొడుకులా మాకు పింఛన్ ఇస్తూ ఆసరాగా నిలుస్తున్నావని మొక్కుతూ కనిపించింది.

– రాజాపేట, నవంబర్ 5

నిత్యావసర సరుకుల పంపిణీ

నిత్యావసర సరుకులు అందజేస్తున్న పింగళన్న సేవాదళ్ సభ్యులు

బీబీనగర్, నవంబర్ 5 : మండల కేంద్రానికి చెందిన ఆకారపు శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. పింగళన్న సేవాదళ్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో ఎండీ మోయిన్, కాసుల రఘునందన్ గౌడ్, తుమ్మల నరసింహారెడ్డి, ఎలుగల నరేందర్, బింగి చంద్రశేఖర్‌యాదవ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి సంస్థాన్‌నారాయణపురం ఎంపీపీ సస్పెన్షన్

ఎంపీపీ గుత్తా ఉమాదేవి

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 5 : పార్టీ వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడుతున్న సంస్థాన్ నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమాదేవి, ఆమె భర్త గుత్తా ప్రేమ్‌చందర్‌రెడ్డిని బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేసినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి కాకుండా వేరే పార్టీ వారికి సహకరిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర అధిస్థానం అదేశానుసారం సస్పెండ్ చేశామని, ఇక నుంచి బీఆర్ఎస్‌తో వారికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. పార్టీ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆర్థిక సాయం

నూతనకల్, నవంబర్ 5 : మండల కేంద్రానికి చెందిన జూలురి సతీశ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. తనతో పాటు నూతనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం సతీశ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.40,500 ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సాగర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సురేశ్, ఆగమల్లు శ్రీధర్, సంతోశ్, చిరంజీవి పాల్గొన్నారు.

అర్వపల్లి, నవంబర్ 5 : జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బొడ్డుపల్లి బాలస్వామి తండ్రి ఉప్పలయ్య గాయపడ్డాడు. బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ.25 వేల ఆర్థికా సాయం అందజేశారు.

పంతంగిలో ఓటు హక్కుపై పలు సూచనలు చేస్తున్న చౌటుప్పల సీఐ దేవేందర్

నిర్భయంగా ఓటు వేయాలి

- చౌటుప్పల్ సీఐ దేవేందర్

చౌటుప్పల్ రూరల్, నవంబర్ 5 : ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా ఉపయోగించుకోవాలని చౌటుప్పల్ సీఐ దేవేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని పంతంగి, నేలపట్ల గ్రామాల్లో కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ ధనుంజయ్య, యాదగిరి పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా నృసింహుడి నిత్య కల్యాణం

మఠంపల్లి, నవంబర్ 5 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో నిత్య కల్యాణాన్ని అర్చకులు ఆదివారం శాస్త్రోక్తంగా జరిపించారు. ముందుగా స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ పురవీధుల్లో గరుడ వాహనంపై స్వామిని ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈఓ నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరం

మేళ్లచెర్వు, నవంబర్ 5 : తెలంగాణ విశ్రాంత ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో శరత్ మ్యాక్సివిజన్ సూపర్ స్పెపాలిటీ ఆస్పత్రి వారితో సంఘ భవనంలో ఆదివారం కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి సర్జరీలు అవసరైన వారికి రిఫర్ చేశారు. ప్రతి నెలా మొదటి ఆదివారం నిర్వహించనున్న శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. సంఘం మండలాధ్యక్షుడు కర్నాటి లక్ష్మీనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఆప్తమిస్ట్ పృథ్వీ, కౌన్సిలర్ రవికుమార్, సంఘం నాయకులు పాల్గొన్నారు.